01ATP12F_01ATP12F.qxd 12-10-2023 PM 10:59 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 13 అక్టోబర్ 2023 పేజీలు : 04

పేదల ముఖాల్లో చిరునవ్వే జగనన్న లక్ష్యం

- సొంతింటి స్వప్నాన్ని నిజం చేసిన జగనన్న - జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే మాలగుండ్ల

జగనన్న లేవుట్ శిలాపలకాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్,ఎమ్మెల్యే, లేవుట్ పరిశీలిస్తున్న కలెక్టర్,ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గోరంట్ల,అక్టోబర్ 12,ప్రభాతవార్త:

సొంత ఇళ్ల కట్టుకోవాలన్న చికరాల స్వప్నం నిజం కావడంతో పేదల ముఖాల్లో చిరునవ్వు విరిసిందని గోరంట్ల మండలం మల్లాపల్లిలో నిర్మించిన జగనన్న కాలనీలో 187 ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు జరగడంతో,పేద ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి,తాము ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాటువంటి ప్రతి నిరు పేదకు ఇళ్లు ఉండాలన్నా దృఢ సంకల్పంతో జగనన్న కాలనీల లెవుట్‌లను ఏర్పాటు చేసి ఇంటి పట్టాను అందజేసి ఇళ్ల నిర్మాణం చేపడుతుంటే ఓర్వని నారా చంద్రబాబు నాయుడు కోర్టుల ద్వారా అపాలని చూసినా కూడా జగనన్న ఇళ్ల నిర్మాణం చేసి పేద ప్రజల సొంతింటి కళను నెరవేర్చారని,మల్లాపల్లి లేవుట్ వద్ద సెంట్ 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఉందని అలాంటి లెవుట్‌లో పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణం చేసి గృహ ప్రవేశాలు చేయడం చాలా అనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికి పేద ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు జగనన్న కాలనీలలో ఇళ్ల నార్మాణం చేపడుతుందని సత్య సాయి జిల్లాలో అతి పేద్ద లేవుట్ మల్లాపల్లి లేవుట్ లని ప్రతి ఒక్కరూ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. గోరంట్ల 2వ వార్డుకు చెందిన అసియా మాట్లాడుతూ ఇంటికోచ్చి మరీ ఇళ్ల మంజూరు చేశారని తాను జీవితంలో ఎప్పూడూ సొంత ఇళ్లు కట్టుకుంటానని అనుకోలేదని ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి వల్లే ఇది సాధ్యపడిందని అద్దే ఇళ్లలో ఉండి ఎన్నో కష్టాలను అనుభవించామని గత ప్రభుత్వ హాయాంలో చాలా సార్లు దరఖాస్తు చేసుకోన్న పట్టించుకోలేదని జగనన్న ప్రభుత్వంలో వలంటీర్లు తన ఇంటికి వచ్చి ఇంటి కోసం దరఖాస్తు చేయించి,ఇంటి స్థలంతో పాటు కట్టుకోవడానికి రూ.80 వేలు డబ్బులు కూడా ఇచ్చారని అనందాన్ని వేక్తం చేశారు.అదేవిధంగా గోరంట్లకు చెందిన పద్మావతి తన అభిప్రాయాన్ని తులుపుతూ పేదల పక్షపాతి జగనన్న మాలాంటి నిరుపేదలు అన్ని విదాల అదుకుంటున్నారని గతంలో ఎప్పుడు లేని విధంగా మాలాంటి పేదలకు సొంతింటి కళ నేర వేరిందని జగనన్నకు తమ కుటుంబం రుణపడి ఉంటుందని ఆనందంతో ముఖ్య మంత్రి వైస్ జగన్ మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపింది.భగతంలో ఏ ప్రభుత్వం ఇంత పేద్ద ఏత్తున ప్రోత్సహించ లేదని కాలనీలు కాదు ఏకంగా ఊళ్లనూ ప్రభుత్వం పేదలకు నిర్మించి ఇవ్వడం చారిత్రాత్మకమని లబ్ధిదారులు తమ అభిప్రాయాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ,జడ్పిటిసి బోయ గిరిజమ్మ,హౌసింగ్ డైరెక్టర్ శైలేంద్రనాథ్‌రెడ్డి,ఆర్డిఓ భాగ్యరేఖ,హౌసింగ్ పిడి చంద్రమౌళిరెడ్డి,హిందూపేరం మున్సిపల్ చైర్మన్ ఇంద్రజ,సెంట్రల్ బ్యాక్ డైరెక్టర్,జిల్లా ఆగ్రోస్ చైర్మన్ రమణారెడ్డి,తహశీల్దార్ రంగనాయకులు,ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా,ఎంపిపి ప్రమీలామూర్తి,వైస్ ఎంపిపి నగభూషన్‌రెడ్డి,జిల్లా జడ్పి కో అప్షన్ డాక్టరన భాషా,మార్కెట్ యార్డు చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి,వైస్ చైర్మన్ నూర్ మహమ్మద్,హౌపింగ్ ఏఈ జగదీష్,మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప,మండల సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి (నమంర),సర్పంచ్‌లు శివానంద,సరోజ నాగేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లబ్ధిదారులు లక్ష్మిదేవి

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

విజయవాడలోని ఏపి సెక్రటేరియట్‌లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ కింద రైతులకు రుణాలు మంజూరు చేసేందుకు అవరసమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి వివరించారు. జగనన్న పాలవెల్లువ కింద యల్లనూరు మండలంలోని దంతలపల్లి, గ్రామంలో 56 మంది రైతులు డైరీకి పాలు పోయడం జరుగుతోందని, రిజిస్టర్ చేసుకున్న రైతుల్లో 26 మంది రైతులు డైరీకి పాలు పోయడం జరుగుతోందని పాలు పోస్తున్న రైతులకు వర్కింగ్ షార్ట్ టర్మ్ రుణాలు అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 15 మంది రైతులకు 45 వేల రూపాయల చొప్పున షార్ట్ టర్మ్ రుణాలు అందించడం జరిగిందని, మిగిలిన అర్హులైన రైతులకు కూడా రుణాలు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అయితే రైతులు లాంగ్ టర్మ్ రుణాలు తీసుకునేందుకు ముందుకు రావడంలేదని అర్హత కలిగిన రైతులు అందరికి రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో సిపిఒ అశోక్‌కుమార్‌రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ భాగ్యలక్ష్మి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రావు, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లనాయక్, స్పందన తహశీల్దార్ వాణిశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎం.గౌతమి

పసికందుపై అఘాయిత్యానికి పాల్పడిన కామాంధుడికి జీవిత ఖైదు

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:

అభంశుభం తెలియని ఓ పసికందుపై అఘాయిత్యానికి పాల్పడిన కామాంధునికి జీవిత కాల శిక్ష విధిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా ఫోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించిందని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. ఎస్‌పి తెలిపిన మేరకు కేసు పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. బెంగుళూరు నుండి తన ఇద్దరు చిన్నపిల్లలతో కలసి పెనుకొండ పట్టణంలో నివాసముంటున్న తన అన్న ఇంటికి మహిళ ప్రసవానికి వచ్చింది. అయితే జూన్ 22,2022న ఉదయం 10:30 గంటలకు ఇంటి ఇవద్ద తన చిన్నారులను వదిలి తల్లిపనికి పోగా, ఒంటరిగా ఉన్న సదరు చిన్నారిని అక్కడే ఉంటున్న మాదిగ చిన్న నరసింహులుదగ్గరకు తీసుకొని అఘాయిత్యానికి పాల్పడగా, బాలిక నొప్పి భరించలేక గట్టిగా అరవడంతో ముద్దాయి అక్కడ ఇనుండి పారిపోయాడని, అదిగమనించి స్థానిక మహిళ చిన్నారి బంధువులకు తెలియజేయగా, మాదిగ చిన్న నరసింహులుపై బాధిత చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు సెక్షన్ 376ఎ, బి ఐపిసి, సెక్షన్ 5,6 ఆఫ్ ఫోక్సో యాక్ట్ క్రింద కేసు నమోదు చేసి అప్పటి డిఎస్‌పి రమ్య కేసు దర్యాప్తు చేసి నిందితుడిపై చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. కోర్టు విచారణలో భాగంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కసనూరు విద్యావతి బాధితురాలి పక్షాన 11 మంది సాక్షులను విచారించి కేసు పూర్వాపరాలు ఇరువర్గాల వాదనలు అనంతరం ముద్దాయికి జీవిత చరమాంకం వరకు జైలు శిక్ష మరియు ఒక వెయ్యి రూపాయల జరిమానాను ఆదేశిస్తూ బాధితు చిన్నారికి రూ.3 లక్షల పరిహారానికి ప్రభుత్వంకు సిఫార్సు చేస్తూ న్యాయమూర్తి రాజ్యలక్ష్మి సంచల తీర్పు చేప్పారన్నారు. ఈ సందర్భగా ఎస్‌పి మాట్లాడుతూ, ప్రియారిటీ కేసులలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి నిందితులకు శిక్షపడేలా పోలీస్ వ్యవస్థ పని చేస్తున్నదన్నారు. తప్పు చేసిన వారు చట్టం నుండి తప్పించుకోలేరని, న్యాయస్థానంలో ప్రవేశ పెట్టిటకు ప్రత్యేక చొరవ చూపిన హోంగార్డు రెహమాన్‌ను కోర్టు కానిస్టేబుళ్ళను శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

ఎపిలో వెనుకబడిన ప్రాంతాలపై స్పష్టత లేని అసమర్ధపు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

- కేంద్రంకాలితో చెబితే తలతో జీ హుజూర్ అంటున్న సీఎం జగన్

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమైక్య ఉద్యమానికి శ్రీకారం - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అనంతపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

వెనుకబడిన ప్రాంతాలపై స్పష్టత లేని అసమర్ధపు ముఖ్యమంత్రి ఎపిలో కొనసాగుతున్నాడని, వేల కోట్లతో ఏర్పాటైన అమరావతి రాజధానిని ధ్వసం చేసి మూడు రాజధానులకు మొగ్గు చూపుతున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డి సుప్రీం కోర్టు ఉత్తర్వులను దిక్కరించడమేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, ఇతర నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరితో ఎపి జరుగుతున్న అన్యాయాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బచావత్ ట్రిబ్యూనల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసిల నీటిలో తెలంగాణకు 299, ఆంధ్రాకు 512 టీఎంసిల నీటిని కేటాయించారని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ తీర్పు పెండింగ్‌లో ఉందని రామకృష్ణ గుర్తు చేశారు. విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం సహాయ రెండు తెలుగు రాష్ట్రాలు కలసి నీటి వాటాలపై నిర్ణయాలు చేసుకుని అందుకు విరుద్ధంగా నేడు బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఘూటుగా విమర్శించారు. గతంలో కర్ణాటకలో అప్పర్ భద్రా ప్రాజెక్టు నిర్మాణం, నేడు కృష్ణా జలాల పున:పంపిణీ వ్యవహారంలో ఎపికి తీవ్ర అన్యాయం జరుగుతుంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నోరు మెదపకుండా ఉన్నాడని ఏకరువు పెట్టారు. కృష్ణా జలాలపై కేంద్ర మంత్రి మండలి నోటిఫికేషన్ ఇచ్చిన రోజు ఎపి సీఎం జగన్ ఢిల్లీలోనే ఉన్నాడని ఆయనతో ఏ మంత్రి మాట్లాడలేదని కనీసం సీఎం జగన్ కేంద్ర జల వనరుల శాఖ మంత్రి షకావత్‌ను సైతం కలవక పోవడం దుర్మార్గమని తూర్పారబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వార్థ ప్రయోజనాలకు రాయలసీమ, నెల్లూరు, ప్రకారం, సాగర్ ఆయకట్టు ప్రాంతాలకు తీవ్రంగా అన్యాయం జరుగుతోందని నీటి కేటాయింపుఏల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ నెల 18న కడప జిల్లా కేంద్రంలో 12 జిల్లాల నాయకులను ఆహ్వానించి భారీగా సదస్సు ఏర్పాటు చేశామని, అదే విధంగా 14న తెలుగు దేశం పార్టీ విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరవుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఇంత జరుగుతున్నా ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిజెపి ప్రభుత్వానికి జీ హుజూర్ అంటూ సాగిల పడుతున్నాడని విరుచుకు పడ్డారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయడం లేదని, ఏపికి ప్రత్యేక హోదా కల్పించడం లేదని, విశాఖ స్టీల్ ప్లాంట్ తరలిస్తున్నా సీఎం జగన్ ఏమీ మాట్లాడటం లేదని దుమ్మెత్తి పోశారు. ప్రస్తుతం బజిఎపి ప్రభుత్వం ఎపికి రావాల్సిన సాగు తాగునీటికి అడ్డు తగులుతున్నారని ఈ అన్యాయాన్ని సహించమని రామకృష్ణ స్పష్టం చేశారు. కేంద్రంపై పెద్ద ఎత్తున సమైక్య ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, నగర కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు.

ఆర్టిసి బస్సులో మాజీ మంత్రి పరిటాల సునీత ప్రయాణం

- బాబుతోనే నేను కార్యక్రమంలో భాగంగాప్రయాణికులను కలిసిన సునీత

ప్రయాణికులతో, ప్రజలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మాజీ మంత్రి పరిటాల సునీత అన్నివర్గాల వారిని కలుస్తున్నారు. గ్రామ గ్రామానికి వెళ్లడమేకాకుండా వినూత్నంగా ముందుకెళ్తున్నారు. ఇందులో గురువారం ఆర్టిసి బస్సులో ప్రయాణం చేస్తూ ప్రయాణికులకు చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. కనగానపల్లి మండలం గుదివాండ్లపల్లినుంచి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్గమధ్యంలో రైతులు, కూలీలను కలుస్తూ చంద్రబాబు అక్రమ అరెస్టు మీద కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆ మార్గంలో ఆర్టిసి బస్సురాగా ఆమె బస్సు ఆపి ప్రయాణికులతోపాటు కొంతదూరం ప్రయాణించారు. వారిసమస్యలు తెలుసుకోవడంతోపాటు చంద్రబాబు అక్రమఅరెస్టును వారికి వివరించారు. ఇందుకుసంబంధించి కరపత్రాలుకూడా అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో ఎలాంటి అవినీతి చేయకపోయినా, అక్రమంగా జైలుకు పంపారన్నారు. చంద్రబాబు రాష్ట్రానికి ఏం చేశారో.. సీఎం జగన్‌రెడ్డి ఏం చేశారో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. చంద్రబాబు అరెస్టుపై అన్ని వర్గాల వారు ఆగ్రహంగా ఉన్నారని సునీత అన్నారు. రానున్న రోజుల్లో దీనికి ప్రజలే బుద్ధి చెబుతారని సునీత అన్నారు.

అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు

- గడపగడపలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న సర్పంచు నాగ మహేశ్వర్‌రెడ్డి

జగనన్న ఆరోగ్య సురక్షలో గర్భవతులకు పౌష్టికాహారం కిట్లు అందచేస్తున్న దృశ్యం

యల్లనూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందిస్తున్నామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మండలంలోని దంతలపల్లి, కొత్తపల్లి, నీర్జాంపల్లి, లక్షుంపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డిలు హాజరయ్యారు.

వారికి ముందుగా సర్పంచు నాగ మహేశ్వర్‌రెడ్డి, వైకాపా కార్యకర్తలు పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటి ంటికి తిరిగి వారికి కేటాయించిన బుక్‌లెట్ల ద్వారా లబ్దిని వివరించారు. దృష్టికి వచ్చిన సమస్య లను సంబంధిత అధికారులకు తెలిపి త్వరితగతిన వాటిని పరిష్కరించాలని సూచించారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతానికి పైగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. నాడు - నేడుతో ప్రభుత్వ పాఠశాలలన్నీ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. టిడిపి అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని ఆమె పిలుపునిచ్చారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం : మండలంలోని దంతలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య భద్రత లభిస్తుందని, ప్రజల ఆరోగ్యం తమ బాధ్యతగా బావించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు. ఇలాంటి గొప్ప పరిపాలనను ప్రజల ఇంటి వద్దకే అందిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుమతి, ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, బాలవెంకటరెడ్డి, నాగలింగేశ్వర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, పురుషోత్తంనాయుడు, ట్రాన్స్‌కో ఎఇ పద్మనాభరెడ్డి, హౌసింగ్ ఎఇ సుప్రజ, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం

- ధర్మవరంలో సందడి చేసిన సినీ తారలు

ధర్మవరం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

దర్మవరం పట్టణంలో మాంగల్య షాపింగ్ మాల్‌ను గురువారం ఉదయం ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవానికి సినీ తారలు మొహిరన్, జబర్దస్త్ యాంకర్ అనసూయ సందడి చేశారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మి ప్రారంభించారు. సినీ తారలను చూడటానికి వందల సంఖ్యలో అభిమానులు రావడం జరిగింది. సినీతారలు చేతులుఊపుతూ అందరికీ అభినందనలు తెలిపారు. కేరింతలు, ఓరింతలతో ధర్మవరం మారుమోగింది. పోలీస్ బందోబస్తు కూడా గట్టిగా అమలు పరిచారు. ఎక్కడా ఎటువటి గొడవలు లేకుండా పటిష్టత ఏర్పాటుచేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతోపాటు షాపింగ్ మాల్‌ను ముఖ్య అతిథులుగా ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద వస్త్ర వ్యాపార సంస్థమాంగల్యషాపింగ్‌మాల్ వరంగల్‌లో ప్రారంభమై అంచెలంచలుగా ఎదిగి, రెండు రాష్ట్రాలకు విస్తరించడం శుభాభినందనని తెలిపారు. అదే విధంగా ధర్మవరంలో ఈ మాల్ ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. అనంతరం సినీతారలు షాపింగ్‌మాల్ అంతా తిరుగుతూ వినియోగదారులను ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పండుగ వాతావరణం సృష్టించారు. అనంతరం సినీ తారలు మాట్లాడుతూ.. ధర్మవరం పట్టుచీరలకు ప్రసిద్ధి గాంచిందని, తాము కూడా ధర్మవరం చీరల పట్ల మక్కువ చూపుతున్నామని తెలిపారు. మాంగల్య షాపింగ్ మాల్‌ను కూడా ధర్మవరం ప్రజలు ఆదరించాలని తెలిపారు. మాల్ డైరెక్టర్లు మల్లికార్జున కోసం నమ:శివారు కాసం కేదార్‌నాథ్ కోసం శివప్రసాద్ పుట్లూరు అరుణ్‌లు మాట్లాడుతూ.. అన్ని వర్గాలకు అన్ని రకాల వేడుకలకు నాణ్యమైన వస్త్రాలను అతి తక్కువ ధరలకే ఇవ్వడం తమ ప్రత్యేకత అని వారు తెలిపారు. తమ సొంత మగ్గాలపై నేసిన వస్త్రాలను మార్కెట్ ట్రెండుకు అనుగుణంగా తయారు చేయించడం వల్ల పోటీ వస్త్ర దారులకు అందకుండా ముందుకెళ్లడం జరుగుతోందని తెలిపారు. ధర్మవరంలో మాంగల్య షాపింగ్ మాల్‌ను ప్రారంభించడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. మా షాపింగ్ కాంప్లెక్స్‌ను పట్టణ ప్రజలందరూ కూడా ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ వేముల జయరాంరెడ్డి, కాచర్ల అంజి, చాంద్‌బాషా, కార్తిక్, అరుణ్, మూర్తి, పుట్లూరు వరుణ్, విశాల్, ప్రవీణ్, వివిధ వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 12-10-2023 PM 10:46 Page 1

సమాచారం హక్కు చట్టం సామాన్యుడికి బ్రహ్మాస్త్రం

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మాట్లాడుతున్న చల్లా కిషోర్ చౌదరి

రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత, కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డైరెక్టర్ చల్లా కిషోర్ చౌదరి సమాచారం హక్కు చట్ట దినోత్సవం అక్టోబర్ 12న 2005న భారతదేశ పార్లమెంట్‌లో ఆమోదించబడిన దినం ప్రజలకు ప్రతి సమాచారం సులువుగా అందాలని, ట్రాన్స్‌ఫరెన్స్‌గా ఉండాలి అని తెచ్చిన చట్టం సహాయ చట్టం అని ఇది సామాన్యునికి వజ్రాయుధం లాంటిది అని ఈ రోజు స్థానిక వినియోగదారుల సమాచార కేంద్రంలో జరిగిన సమాజంలో చల్లా కిషోర్ చౌదరి మాట్లాడారు. సమావేశంలో జర్నలిస్టు లింగప్రసాద్, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, ఓబుళరాజు, రోజ్లీ రాజేష్, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి సెలిన చౌదరి, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ హరి, స్ఫూర్తి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎల్లవేళలా అండగా ఉంటుంది

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

రూరల్ మండలంలోని ముద్దినాయనపల్లి గ్రామ తెదేపా కార్యకర్త ఆదిమూలం హరినాథ్ భార్య రామాంజినమ్మ ఆకస్మికంగా మృతి చెందడంతో ఆమె భౌతిక దేహానికి టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. టిడిపి అన్ని విధాలా ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయనతోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య రక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష ఎంపిడీఓ దాసానాయక్

బ్రహ్మసముద్రం అక్టోబర్ 12 ప్రభాతవార్త,

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ దాసానాయక్

మండలంలోని ఎరడికెర గ్రామ పంచాయితీలో గురువారం సర్పంచ్ అంజినమ్మ అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపిడీఓ దాసానాయక్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం,అధికారుల భాధ్యతగా తీసుకొని ప్రజల ఆరోగ్యంను క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి తగిన వైధ్యం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన కార్యక్ర మంలో ప్రజలకు వైధ్యం అందించామని అన్నారు.అనంతరం డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం తహశీల్దార్ బాలకిషన్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్య రిత్యా కార్యక్రమా లలో ఆరోగ్య పరిక్షలు చేయించుకొని తగిన మందులు తీసుకోవాలని అన్నారు,ప్రతిఒక్కరూ తమతమ పిల్లలకు బాల్యవివాహాలు చేయకుండా పిల్లలు అలోచించే వయస్సు వచ్చినప్పుడు వారికి వివాహం చేస్తే వారిజీవితాలు సుఖంగా వుంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఓబుళపతి,ఐసిడియస్ సూపర్‌వైజర్ రామాంజినమ్మ,సంఛాయితీ కార్యదర్శి రవి,ప్రేమలత,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

కంబదూరు,అక్టోబర్ 12,ప్రభాతవార్త: మండలంలోని అండేపల్లి గ్రామానికి చెందిన హోంగార్డు మారెన్న అను అతడు రాయదుర్గం నందు విధుల నిర్వహనలో ఉండి గత రెండు నెలల క్రితం గుండె పోటుతో మృతి చెందిన విషయం విధితమే,ఐతే ఆకుటుంబాన్ని మానవత్వంతో ఆదుకోవాలనుకున్న కళ్యాణదుర్గం పోలీసన సబ్ డివిజన్ పరిధిలోని పోలీసన సిబ్బంది ఎర్రబండ గ్రామానికి చెందిన ఎస్ఐ రామాంజనేయులు కలసి పోగు చేసిన 85 వేల రూపాయలను నగదు రూపంలో కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసుల ఆదేశాల మేరకు పట్టణ సిఐ తేజోమూర్తి చేతుల మీదుగా గురువారం అందజేశారు.

మలుగూరులో జగనన్న ఆరోగ్య సురక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న దీపికావేణు

హిందూపురం టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

హిందూపురం రూరల్ మలుగూరు గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందాలన్న ఉద్దేశ్యంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇది పేద ప్రజలకు ఒక వరంలాంటిదని గర్భవతులు, బాలింతలకు ప్రజలకు వున్న అనారోగ్య సమస్యలు, అంటువ్యాధులు ఆరోగ్యశ్రీ కంటి వెలుగు పథకం తదితర వ్యాధులపై జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరుగుతుందని అంతేకాకుండా పిల్లల్లో అనారోగ్య సమస్యలు, సాధారణ ఆరోగ్య సమస్యలు వున్న వారికి మందులు సలహాలు ఇచ్చి వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో మార్పులు తీసుకరావడం జరిగిందన్నారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేయాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయక కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రాము, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

మంచి ఆహారంతోనే ఆరోగ్యం

హిందూపురం టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కేశవులు

మంచి ఆహారంతోనే ప్రతి ఒక్కరికి ఆరోగ్యం లభిస్తుందని పట్టణ ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు సంకల్ప సంపూర్ణ స్వా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ కేశవులు అన్నారు. గురువారం హిందూపురం రూరల్ ఎల్ఆర్‌జి పాఠశాలలో విద్యార్థులకు ఆర్యోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇంటిలో వున్న ఆహారాన్ని తీసుకోవాలని, అదేవిధంగా అధిక తీపి అధిక ఉప్పుతో వున్న వంటకాలను దూరం చేయాలన్నారు. అదేవిధంగా బయట దొరికే జంక్‌ఫుడ్, కూల్‌డ్రింక్స్ తదితర వాటిని తీసుకోకూడదని తదితర జాగ్రత్తలు వివరించారు. ఈ కార్ యక్రమంలో వైద్యులు రామచంద్ర, అప్తాబ్, పాఠశాల కార్యదర్శి బాలసుందరం, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 15 నుండి లేపాక్షిలో శరన్నవరాత్రి వేడుకలు

లేపాక్షి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయంలో ఈ నెల 15వతేదీ నుండి 23వతేదీ వరకు దేవిశరన్నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ నరసింహమూర్తి గురువార ం ఒక ప్రకటనలో తెలిపారు. 15న శ్రీమహాలక్ష్మీ అలంకారము, 16న గాయత్రీదేవి, 17న అన్నపూర్ణదేవి, 18న లలితాదేవి అలంకారము 19న శ్రీబాలాత్రిపురసుందరి అలంకారము, 20న శ్రీసరస్వతీదేవి, 21న శ్రీరాజరాజేశ్వరిదేవి, 22న దుర్గాదేవి అలంకారము, 23న విజయదశమి మహిషాసురమర్దిని అలంకారము నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

నూతనంగా నిర్మించిన వేదిక ప్రారంభం

లేపాక్షి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని చోళసముద్రం ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన వేదికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధామణి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ నారాయణస్వామి గురువారం ప్రారంభించారు. వేదికను కరణం విజయ్‌రావు కుమారుడు ఆ వేదిక పైకప్పును ఏర్పాటు చేశారు. ఆ వేదికను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పలువురు పలు రకాలుగా సహాయ సహకారాలు అందించారన్నారు. ఇందులో భాగంగా వేదిక నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్ష

లేపాక్షి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పెద ప్రజల ఆరోగ్యానికి రక్ష అని మండల ప్రత్యేక అధికారి సుదర్శన్, తహశీల్దార్ బాబు, ఎంపిడిఒ నరసింహనాయుడు, ఇఒఆర్‌డి శివన్నలు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన లేపాక్షి కస్తూరిబా విద్యాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 300 మందికిపైగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి వారి సంపూర్ణ ఆరోగ్యానికి అవసరమైన చర్యలు ముఖ్యమంత్రి చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటచిరంజీవి, కంటి వైద్యనిపుణుడు సుబ్బారావు, ఎంపిహెచ్ఇఒ సుదర్శన్, కార్యదర్శులు నాగేంద్ర, ప్రకాష్, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రహదారులకు మట్టిని తోలిన టిడిపి నాయకులు

రోడ్డుకు మట్టి తోలుతున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని లేపాక్షి సమీపంలో వున్న ఐదు కళ్లు సదాశివనగర్‌లో గుంతలమైన రహదారులకు తెలుగుదేశం పార్టీ నాయకులు మట్టిని తోలించారు. చాలా ఏళ్లుగా సదాశివనగర్‌లో రహదారులు గుంతలమయమై నడిచేందుకు కూడా వీలు లేని పరిస్థితి వుండేది. ఈ విషయాన్ని గుర్తించిన టిడిపి నాయకులు గురువారం మట్టిని తోలించి గుంతలను పూడ్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజు, మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, నాగలింగరెడ్డి, ఆదినారాయణరెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్; చాకలి రవి, తిప్పిరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన సేవలు అందించండి

హిందూపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

వైద్యాధికారికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని గురువారం వైద్యశాఖ విచారణ అధికారికి సిపిఐ నాయకులు వినతిపత్రం అందచేశారు. ప్రభుత్వాసుపత్రిలో పేదల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా ఫిర్యాదు చేశారు. కాన్పుల కొరకు గర్భవతులు ప్రభుత్వాసుపత్రికి వస్తే ఇక్కడ నుండి వైద్యులు ప్రైవేటు ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు చేసేందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని వీటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వాసుపత్రిలో సిటీస్కాన్ లేదని మధ్యాహ్నం 12 గంటల తరువాత ఒపి మూసి వేస్తున్నారని దీంతో పేద ప్రజలకు ఎంతో ఇబ్బందులు కలుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద్, ఇస్మాయిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కెప్టెన్‌కు ఆర్థిక సాయం

చెక్కు అందచేస్తున్న వెంకటస్వామి

హిందూపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

భారతదేశ దివ్యాంగుల క్రికెట్ కెప్టెన్ వసంత్‌కుమార్‌కు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జెవి వెంకటస్వామి గురువారం 30 వేల రూపాయల ఆర్థికసాయం అందచేశారు. బంగ్లాదేశ్‌లో జరిగే క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న దివ్యాంగుల జట్టు కెప్టెన్ వసంత్‌కుమార్‌కు వెంకటస్వామి నగదు అందచేసిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకుడు బేవనహళ్లి ఆనంద్ కూడా కెప్టెన్ వసంత్‌కుమార్‌కు ఆర్థిక సాయాన్ని అందచేశారు.

ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణం జగనన్న ధ్యేయం

సమావేశంలో మాట్లాడుతన్న వైకాపా మండల కన్వీనర్ ,న్యూట్రిషన్ స్టాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

డి.హిరేహాళ్ అక్టోబరు 12 ప్రభాతవార్త

ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణం సి.ఎం. జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేమని వైద్యం గ్రామీణప్రజలచెంతకు చేరాలన్న సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించడం జరుగుతోందని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం డి.హిరేహాళ్ మండలం మడేనహళ్ళి గ్రామ సచివాలయం ఆవరణలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సంక్షేమం, ఆరోగ్య సకాలంలో ప్రజలకు అందితే వైద్య ఖర్చులు తగ్గి ఆర్థిక పరిపుష్టి చెందుతారన్న ఆలోచన, ముందు చూపుతో గ్రామీణ ప్రాంతాల్లో సురక్ష క్యాంపులు నిర్వహించి ఎందరో రోగులకు పరీక్షలు నిర్వహించి జగనన్న ప్రభుత్వం ఉచిత మందులు, మాత్రలు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. సురక్ష శిబిరాల్లో ప్రతేక నిపుణులైన వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అవసరమైతే రోగికి పైసా ఖర్చులేకుండా అన్ని సౌకర్యాలతో కూడిన ఆసుపత్రులకు తరలిస్తారని అన్ని సామాజిక వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు అన్ని విదాలా మంచి చేస్తున్న సి.ఎం.ను ఆయన ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ని వచ్చేఎన్నిల్లో ఆశీర్వదించాలని ఆయన తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు

వైద్యం పేదల దరిచేరాలి...కన్వీనర్

పేద ప్రజలు వైద్యం కోసం అప్పులపాలై ఆర్థికంగా క్షీణించరాదన్న దృఢ సంకల్పంతో మన ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు గ్రామాల్లో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారని వైకాపా మండల కన్వీనర్ వన్నూరు స్వామి తెలిపారు. ఎల్ల వేళల ప్రజల అభివృద్ధి, సంక్షేమం, చిన్నారుల భవిష్యత్తు లాంటి ఆలోచనలతో మన ప్రియతమ ముఖ్యమంత్రి పాలనను ముందుకు తీసుకెళ్తున్నారని ఈ బాటలోనే విద్య, వైద్యంకు పెద్ద పీటవేశారని మన బాగోగుల కోసం అను క్షణం ఆలోచించే నాయకుడిని, ఆయన పరివారాన్ని మరోసారి దీవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య కరంగా ఉన్నప్పుడే ఆరోగ్య వంతమైన వాతావరణం నెలకొంటోందన్న ఆలోచనతో సి.ఎం.ఆరోగ్య సురక్ష క్యాంపులతో అధికారులను, సిబ్బందిని, వలంటీర్లను పట్టణాలు, గ్రామాల్లో ఇంటింటికి ఆరోగ్యం సర్వే చేయించి అందరికి మెరుగైన వైద్యం అందించే కార్యక్రమంకు శ్రీకారంచుట్టి చరిత్ర సృష్టించారని ప్రజా నాయకుడున్న ఖ్యాతిని జగనన్న గడిస్తున్నారని ఆయన తెలిపారు. సురక్ష వైద్య శిబిరంలో 339 మందికి పరీక్షలు నిర్వహించి మందులు మాత్రులు పంపిణీచేసినట్లు డి.హిరేహాళ్ పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రవణ్‌కుమార్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు నజినీన్, జస్వంత్, ఉమాహేశ్వర్, మోహన్‌సాయిలు రోగులకు పరీక్షలు నిర్వహించి వారి సలహాల మేరకు తగిన మందులు, మాత్రులు పంపిణీ చేయడమైనదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వ అర్హులైన ప్రజల కోసం ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలను ప్రజలకు వివరించి మరోసారి సి.ఎం. తోపాటు స్థానిక ఎమ్మెల్యేను మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. సమావేశ:లో పాలనాధికారి బలరాంరావు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఎంపీహెచ్ఈఒలు రాజశేఖర్, ఖాదీర్, హెల్త్ సూపర్‌వైజర్ జి.శాంతకుమారి, సర్పంచిలు శ్రీనివాసులురెడ్డి, గంగమ్మ, ఎంపీటీసీ గంగమ్మ, వైకాపా మైనార్టీ నాయకుడు రహంతుల్లా, విద్యాకమిటి ఛైర్మెన్ తొండ వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షుడు సూరియాదవ్, నల్లబండ్ల వంద్రప్ప, నాయకులు ఎరిస్వామి, పులకుర్తి చంద్ర, సోమన్న, బసయ్య, చింతపండు ఆంజనేయులు, హనుమయ్య, ఖశీంపీర, వెంకటేశులురెడ్డి, గంగిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు హాజరయ్యారు.

13వ తేది వస్తున్న జీతాలు అందలేదు..

- జీతాలు చెల్లించండి మహా ప్రభో- ఏపిటిఎఫ్ డిమాండ్ చేశారు

శెట్టూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలంలో పని చేయుచున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు 13వ తేదివస్తున్న జీతాలుచెల్లించకపోవడం చాలా బాధాకరమని, కుటుంబ పోషణ చాలా ఇబ్బందికరంఅని, కనీసం పాఠశాలకుసంబంధించిన రవాణా సౌకర్యాలు నిమిత్తం జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. బ్యాంకు ఇఎంఐలు సకాలంలో చెల్లించలేకపోతున్నారు. జీతభత్యాలను ప్రతి నెల సకాలంలో చెల్లించాలని శెట్టూరుమండల ఏపిటిఎఫ్‌అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు విజయ్,మురళీలు, నాయకులుఎర్రిస్వామి,ఈరన్న,భషేర్, కృష్ణకుమార్, కృష్ణ,రవి,శివప్ప,వీరభద్ర,చంద్రశేఖర్, నగేష్, శాశావలి, సిద్దరంగప్ప, మోహన్, ఉమా మహేష్, మంజునాథ్ తదితరులు డిమాండ్ చేశారు.

జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయ్

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి

కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

శెట్టూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని బసంపల్లి గ్రామంలో ఇంటింటికీ బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం మానేసి కేవలం కక్ష పూరితంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వాన్ని నీలదీసే వారిపై అక్రమ కేసులు పెట్టడం తప్ప మరొకటి లేదని ఇలాంటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు ఉన్నం హనుమంతరాయచౌదరి అన్నారు. అందులో భాగంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ మహిళలు, రైతులకు ఈ సైకో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వివరిస్తూ సాగారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైకాపా నాయకులు, వైకాపా ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులనే కాకుండా సామాన్యులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాలను ప్రజలకు తెలియజేస్తున్న టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రిపై అక్రమ కేసులు బనాయించారని, తప్పుడు కేసులు పెట్టిన వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపెందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గురుప్రసాద్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కరిడిపల్లి రంగప్ప, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, మాజీ సర్పంచు నాగిశెట్టి, మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షులు మారుతికుమార్, పెద్ద తోట ఈరన్న, పాలబండ్ల రామన్న, మల్లిపల్లి నారాయణ, తలారి చంద్రమౌలి, మాజీ కౌన్సిలర్ నాగరాజు, యల్లప్ప, హనుమంతు, అమీర్ బాషా, రుద్రేష్, హనుమంతరాయుడు, నారాయణ, మల్లేశప్ప, నరసింహారెడ్డి, చనమల్లప్ప, నారాయణ, గోవిందు, ఆంజినేయులు, రాజశేఖర్‌రెడ్డి, నరసింహప్ప, నాగరాజు, లక్ష్మణమూర్తి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే సీఎం జగన్ ధ్యేయం

- వైసీపీ మండల కన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి

కనగానపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మాట్లాడుతున్న వైసీపీ మండల కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి

మండల పరిధిలోని కోనేటి నాయుని పాళ్యం గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వైసీపీ కన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి గ్రామాల్లోకి డాక్టర్లు వచ్చి పరీక్షలు చేసి వారికి మందులు అలాగే వైద్యచికిత్సలకు రెఫర్ చేయడం లాంటివి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమాన్ని ఆరోగ్యపరంగా చూడడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రమాదేవి, ఈఓఆర్‌డి అనిల్‌కుమార్, మండల వైద్యాధికారి చెన్నారెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, ఎంఈఓ-2 శ్రీదేవి, వైసీపీ నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఊటబెల్లంను ధ్వంసం చేస్తున్న ఇంటెలిజెన్స్ టీం

నాటుసారా పట్టుకున్న ఇంటెలిజెన్స్ టీం

బెలుగుప్ప, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలో అనికెనహాల్‌లో బెలుగుప్ప వారు నాటు సారా చేస్తున్నారని తెలుసుకుని ఇంటెలిజెన్స్ టీం ఊటబెల్లం, 8 లీటర్లు పట్టుకుని ధ్వంసం చేశారు. ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని కళ్యాణదుర్గం సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ నాయక్ తెలిపారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలో గంగవరం జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు నాగేశ్వరి, సాయిని, సాయి చైతన్య, హ్యాండ్‌బాల్‌లో కళ్యాణదుర్గం తాలూకాలో హ్యాండ్‌బాల్‌లో ప్రథమ బహుమతులు పొందడం వల్ల వీరిని కడపలో జరిగే రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ క్రీడాకారులకు పాఠశాల ఉపాధ్యాయులు, పిడి తిమ్మరాజులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

14 గ్రామాల్లో జగన్న గృహ ప్రవేశాలు

రిబ్బన్ కట్ చేస్తున్న సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగప్ప

బెలుగుప్ప, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలకేంద్రంలో 12వ తేదిన గురువారం మండలంలో 14గ్రామాల్లో నవరత్నాల పథకాలలో జగ

పేదలకు కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు

- ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

రాప్తాడు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని పాలచెర్ల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. పేదలకు కూడా కార్పోరేట్ స్థాయిలో వైద్యాన్ని ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంది. దాదాపు 270 మందికి ఆరోగ్య పరీక్షలు చేశారు. ఆరోగ్య పరీక్షలతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నా డాక్టర్లు అందుబాటులో ఉంటారని అదే విధంగా ఏమైనా సమస్యలు ఉంటే మాకు తెలియజేయాలని వాటిని సకాలంలో తీర్చే విధానంగా అడుగులు వేస్తామని తెలియజేశారు. అదే విధంగాగ్రామంలో ఎవరికి ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని పంచాయితీ సెక్రెటరీకి ఆరోగ్య సమస్యలు లేకుండా ఉండాలని ఏఎన్ఎంకి చెప్పారు. ఇటువంటి సేవలు అందిస్తున్న మన ముఖ్య మంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని, మన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పసుపుల హేమావతి ఆది, మండల కన్వీనర్ జూటూరు శేఖర్, ఎంపిడిఓ సాల్మన్‌రాజ్, ఎంపిటిసి లక్ష్మిదేవి, సర్పంచు మధుసూధన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శీన, వైఎస్ ఆర్‌సిపి నాయకులు నారాయణరెడ్డి, ఓబిరెడ్డి, కుర్లాపల్లప్ప, సచివాల యసిబ్బంది, ఆశావర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

చంద్రబాబు అక్రమ కస్టడీని ఖండిద్దాం - మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

చంద్రబాబు అక్రమ కస్టడీని ప్రజలంతా ఖండించాలని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. గురువారం ఒకటవ డివిజన్ ఎర్రనేల కొట్టాలలో బాబు అక్రమ అరెస్ట్ అంశాన్ని ఇంటింటికి వివరించి కరపత్రాలను అందించారు. ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు వయసును కూడా చూడకుండా రుజువులు సాక్ష్యాలు లేకపోయినా అక్రమంగా నిర్భందించారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నారన్నారు. జెఎన్‌టియుతో పాటు నగరంలోని రెండు స్కిల్ డవలప్‌మెంట్ కేంద్రాలను పరిశీలించామని, అక్కడ వేల మంది విద్యార్థులకు శిక్షణ అందించారని, ప్రభుత్వం రాష్ట్రంలోని 42 కేంద్రాలను ప్రాథమికంగా పరిశీలిస్తే నిజా నిజాలు తెలుస్తాయన్నారు. అన్నా క్యాంటీన్లలో, పెన్షన్లలో, డ్రిప్ సబ్సిడీల్లో కూడా అవినీతి వుందేమో అంటారని వ్యంగ్యంగా విమర్శించారు. ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఎందుకు ఓటేశామని బాధపడుతున్నారన్నారు. మాకు పై స్థాయిలో న్యాయం జరగనప్పుడు ప్రజల్లోకి వెళతామన్నారు. ప్రజల నుండి స్పందన లభిస్తోంద ని, చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి బాధపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి ఆదినారాయణ, దేవల్ల మురళి, ముక్తియార్, అజీజ్, సరిపూటి రమణ, చంద్రమౌళి, ఖాదర్‌వలి, బంగి నాగ, మారుతికుమార్‌గౌడ్, వెంకటేష్, రాజా రావు, నారాయణ స్వామి యాదవ్, సుధాకర్‌యాదవ్, బొమ్మినేని శివ, కడి యాల కొండప్ప, మల్లికార్జున, గుర్రం నాగభూషణం, ముబారక్ రఫీక్ అహ్మద్, గోపాల్‌గౌడ్, బోయపాటి బాలప్ప, రాయల్ రఘు, జేయం బాష, పోతుల లక్ష్మినరసింహులు, వన్నూర్, బోయ మూర్తి, కనుమచౌడయ్య, గంగ వరం అంజి, తెలుగు మహిళలు విజ యశ్రీరెడ్డి, సంఘ తేజస్విని, సరళ, జానకి, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, బుజ్జమ్మ, హసీనా, షరీన, కృష్ణవేణి, వసుంధర, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

పర్మిషన్ లేకుండా అక్రమంగా వేస్తున్న డ్రైనేజీ కాలువ పనులను అడ్డుకున్న సర్పంచ్

ఎవరి అండతో మీరు డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు చేస్తూన్నారు - డ్రైనేజీ కాలువ ఏర్పాటుకు మీకు పర్మిషన్ ఇచ్చిన వారు ఎవరు చెప్పండి - ప్రైవేట్ వెంచర్ యాజమానిని నిలదీసిన సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

ప్రైవేట్ వెంచర్ యాజమానికి నోటీసు అందజేసిన అధికారులు

అనంతపురం రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో సర్వే నెంబర్ 89బై 10బి లో 1ఎకరా భూమిలో రాజహంస విలాస్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులు పంచాయితీకి అరకోరగా చలానా రూపంలో అమౌంట్ చెల్లించి వెంచర్ ఏర్పాటు చేసుకుని అక్కడ వేసిన ప్లాట్స్ అమ్ముకుని అక్కడి ప్లాట్స్ డ్రైనేజీ నీరు పోవుటకు పంచాయితీ పర్మి షన్ లేకుండా అక్రమంగా డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేస్తుండంతో సర్ప ంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ డ్రైనేజీ కాలువ ఏర్పా టు పనులను అడ్డుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ పంచాయితీలోని సర్వే నెంబర్ 89బై10బిలో ప్రైవేట్ వ్యక్తులు 1 ఎకరా భూమిలో రాజహంస విలాస్ పేరుతో వెంచర్ ఏర్పాటు చేసుకు ని ఆ వెంచర్ లోని డ్రైనేజీ నీరు పోవటానికి పంచాయితీ నుంచి ఎటువంటీ పర్మిషన్ లేకుండా అక్రమంగా డ్రైనేజీ కాలువ ఏర్పాటు పనులు చేస్తుండంతో ఆ పను లను అడ్డుకుని ఎవరి అండతో మీరు డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు చేస్తూన్నారని డ్రైనేజీ కాలువ ఏర్పాటుకు మీకు పర్మిషన్ ఇచ్చిన వారు ఎవరు చెప్పాలని నిలదీయడంతో ఉప సర్పంచ్ నరేంద్రరెడ్డి మాకు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసుకొమని పర్మిషన్ ఇచ్చారని వెంచర్ యజమానులు తెలపడంతో ఆయన ఎవరు మీరు మీకు పర్మిషన్ ఇవ్వాడానికి ఆయన ఏమైనా సర్పంచ్, లేక అధికార ఉప సర్పంచ్ నరేం ద్రరెడ్డి చెప్పితే మీరు ఎలా డ్రైనేజీ కాలువలు వేస్తారని వెంచర్ యజమా నులను సర్పంచ్ నిలదీసి వెంటనే పర్మిషన్ తీసుకునే వరకు ఏలాంటీ పనులు చేయకూడదు వెంటనే పనులను ఆపాలని తెలియజేయడం జరిగిందన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన అధికారులతో ఉప సర్పంచ్ నరేంద్రరెడ్డి ఎకమై వెంచర్ యజమా నులతో డబ్బులు వసూలు చేసుకుని పంచాయితీ ఆదాయా నికి గండికొట్టీ ఆ వెంచర్లకు అధికా రుల తో అక్రమంగా పర్మిషన్ ఇప్పించి పంచాయితీకి తీవ్ర నష్టం చేయడం జరిగిందని ఇప్పుడు మళ్ళి అదే విధంగా పంచాయితీ ఆదయానికి గండికోడుతూ వెంచర్ యజమానులతో డబ్బులు తీసుకుని అక్రమంగా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయించడం జరు గుతుం దన్నారు. గతంలో ఒక వెంచర్ యజమానులు అవుడా పర్మిషన్, పంచాయితీ అధికారి పర్మిషన్ తీసుకుని డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేసుకుంటుంటే వాటీపైన నానా రచ్చ చేసిన ఉప సర్పంచ్ నరేంద్రరెడ్డి ఇప్పుడు ఎలాంటీ పర్మిషన్ లేకుండా ఏవిధంగా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేపిస్తారని ఆమె ప్రశ్నించారు. అక్రమంగా డ్రైనేజీ కాలు వలు ఏర్పాటు చేస్తున్న వెంచర్ యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆధికారులకు సర్పంచ్ ఆదేశించ డంతో అధికా రులు వెంటనే డ్రైనేజీ కాలువ ఏర్పాటు పనులు నిలిపివేయాలని వెంచర్ యజమానులకు నోటీసులు అందజేశారు. పంచాయితీలో గల వెంచర్ యజ మానులు కాని ఇతరులు ఎవరైన ఇల్లు నిర్మాణానికి కానీ,డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసుకోవడానికి కానీ పర్మిషన్ తీసుకోకుండా పనులు చేస్తే అటువంటీ వారిపై పంచా యితీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

డ్రైనేజీ పనులను అడ్డుకుంటున్న సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

ప్రైవేట్ వెంచర్ యాజమానికి నోటీసు అంద జేస్తున్న అధికారులు

ఎవరికి న్యాయం చేశావు జగన్

- కుటుంబం అంటే గౌవరం లేని వ్యక్తివి నువ్వు కాదా - సొంత తల్లి, చెల్లి మీద చులకన భావం జగన్‌ది - జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

కుటుంబ వ్యవస్థ మీద గౌరవం వున్న వ్యక్తి దమ్ముంటే సొంత బాబాయి హత్య కేసు మీద పోరాడుతున్న చెల్లెలికి ఎందుకు మద్దతు ఇవ్వలేదని జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య విమర్శించారు. తన రాజకీయ స్వలాభం కోసం సొంత కుటుంబంలోని తల్లిని, చెల్లిని రోడ్డుపై తెచ్చి రాజకీయంగా వాడుకుని ఈ రోజు తన సొంత తల్లిని చెల్లిని తరిమేసింది నువ్వు కాదా జగన్‌రెడ్డి ఈ రోజు వారు ఆంధ్రా నుండి గెంటితే తెలంగాణలో పడ్డారా లేదా అని ఆత్మ పరిశీలన చేసుకో తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని నువ్ వ నిన్ను ఎన్నుకున్న పాపానికి రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయలేని నువ్వు వారాహి యాత్ర ద్వారా పవన్‌కళ్యాణ్ రోడ్డుపైకి వచ్చి మీ పరిపాలనపై ప్రజల మధ్యన ఎండగడతా అంటే రాజకీయంగా పవన్‌కళ్యాణ్‌ను ఎదుర్కోలేక పవన్‌కళ్యాణ్ పెళ్ళిళ్ల గురించి మాట్లాడడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమన్నారు. ఒక రా ష్ట్ర ముఖ్యమంత్రిగా బహిరంగసభలో న్యాయబద్ధంగా విడి పోయిన మహిళల ప్రస్తావన తెచ్చిన నీవు రాజకీయ అజ్ఞానివని, రాజా ్యంగం తెలియదు రాజ్యాంగ విలువులు తెలి యని వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం సిగ్గుచేటన్నారు. బహిరంగ సభ ్లో నాలుగున్నర సంవత్సరాల కాలంలో తాను రాష్ట్రానికి ఏం చేశాడు చెప్పా ల్సిందిపోయి ప్రతపక్ష నాయకులపై విమర్శలు మాత్రమే జగన్‌రెడ్డి పంతాగా మారిందన్నారు. ఎప్పుడు ఎక్కడ ఎలా మాట్లాడాలో తెలియదని, ఎక్కడ నవ్వాలో తెలియదని, రాష్ట్రంలో పరిపాలన ఎలా చేయాలో తెలియదని, రాష్ట్ర ప్రజలకు ఏం చేయాలో తెలియదని, ఒక పిచ్చి పట్టిన సైకో మాదిరి వుంది జగన్ పరిస్థితని, పిచ్చోడి చేతిలో రాయి మాదిరి వుంది రాష్ట్ర పరిస్థితి అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి తన రాజకీయ జీవితం ప్రస్థానం గమ నిస్తే తన సిఎం కుర్చీ కోసం విమానాశ్రయంలో దాడి, రాష్ట్రం లో సామాన్య బతుకుల అస్తవ్యస్తం, తాను అక్రమంగా సంపాదించిన డబ్బు తో రాష్ట్ర ప్రజలను కొనగలన్న ధీమాతో ప్రతిపక్షాలపై కేసులు, ప్రతిపక్ష నాయకులపై తప్పుడు మాటలు ఇంకా ఏం చేస్తాడో అని రాష్ట్ర ప్రజలు భయ పడు తున్నారన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను ఎదుర్కొనే దమ్ము లేక జగన్‌రెడ్డి పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని రాబోవు ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఏకమై జగన్‌రెడ్డిని ఇంటికి పంపిస్తారని ఆయన ఘాటుగా విమర్శించారు.

అంకె ఈశ్వరయ్య

వెయిట్ లిఫ్టింగ్ క్రీడ ఎంపికలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్‌లోభాగంగా గురువారం స్విమ్మింగ్, కోకో, వెయిట్ లిఫ్టింగ్ క్రీడలను సెలక్షన్ జరగడం జరిగింది. స్విమ్మింగ్ సెలక్షన్‌లో గిరిష్ అకాడమీ స్విమ్మింగ్ పూల్‌లో, కోకో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, వెయిట్ లిఫ్టింగ్ డిఎస్ఎ ఇండోర్ స్టేడియంలో జరగడం జరిగింది.

ఎంపికైన విజేతలు : అండర్-17 గర్ల్స్‌లో స్విమ్మింగ్ సెలెక్ట్ అయిన క్రీడాకారులు వాణి సనప, ధరణి, దీపిక, కీర్తన, ఇందు, హేమలత, పవత్ర, పూజ, తేజశ్విని, మంజుల, చందన, రేఖ, రక్షిత, ప్రమీళ, అండర్-14 గర్ల్స్ లో ప్రశాంతి, జస్సింత, జోష్ణ, గీత, లలిత, బ్లెస్సి, ఉపాసన, జాహ్నవి, శ్రీవాణి, నవిత, సరిత, ప్రియాంక, సిదార్, నిమ్రా, హరిప్రియ, జోష్ణ సనప, వెంకటలక్ష్మి, భవాని, అండర్-17లో ఆది, జయంత్‌కుమార్, రామ్ చరణ్, హరి, కిషోర్, కృష్ణ, వేణుగోపాల్, విజయ్ సింహారెడ్డి, పవన్, చైత న్య, రుషి, కృష్ణకార్తిక్, సాయితేజ, సంతోష్, లోకేష్, జగదీష్, సోహెల్, ప్రశాంత్, వరుణ్‌కుమార్, అండర్-14 బాయ్స్‌లో జశ్వివ్, బృంద దేశ్వరరావు అభిషేక్ ఈశ్వరయ్య, పద్మ, వెంకటరెడ్డి, కార్తిక్, సాయి, కార్తిక్, గురుచంరణ్, రామ్ చరణ్, నాగ వం శీ, అరుణ్‌కుమార్ నాయక్, రేవంత్, బాలాజీ, చరణ్‌కుమార్, సురేంద్ర, మధు, అండర్-17 బాయ్స్‌లో వెయిట్ లిఫ్టింగ్ అవినాష్, అమర్, హేమ ంత్, రామ్ చరణ్, తేజ , చరణ్‌కుమార్, గణేష్‌రెడ్డి, సుభాష్, అజయ్, ఇక్రమాన్ వలి, అండర్-17 గర్ల్స్‌లో రమాదేవి, ప్రవసి, పూజ, అజయ్, స్రవంతి, లక్ష్మి, ఆ యుమన్, ్రతిమ, అలేఖ్యలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సుగుణ భాయి, ఆంజినేయులు, సమన్వయకర్త ఎల్. నాగరాజు, అబ్జర్వర్ సిరాజ్, గట్టు నాగరాజు, శకుంతల కోటప్ప వేణుగోపాల్, చెల్లా ఓబులేష్ పిడి పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులు

అక్రమంగా తరులుతున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

పామిడి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

నిరుపేదలను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రభుత్వ చౌకాదాన్యపు డిపోల ద్వార సరఫరా చేస్తున్న పిడిఎస్ బియ్యం అక్రమంగా తరులుతుండటంతో గురువారం పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. గత కొన్నేళ్ళుగా కొంతమంది వ్యక్తులు జిల్లా వ్యాప్తింగా ప్రత్యే కించి పామిడిలో పిడిఎస్ బియ్య ంను అక్రమంగా తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న విలేఖరులు రాబడిన సమాచారం మేరకు శ్రీ సరస్వతీ విద్యామందిరం సమీపంలోని ఓ ఫాస్‌ఫుడ్ సెంటర్ నందు పిడిఎస్ బియ్యంను అక్రమంగా నిల్వ ఉంచుకుని అక్రమంగా తరలిస్తున్న సమాచారాన్ని పోలీసులు, రెవెన్యూ అధికారులకు తెలియజేయగా పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకుని పిడిఎస్ బియ్యంను స్వాదీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. నిరుపేదలకు అందాల్సిన పిడి ఎస్ బియ్యం అక్రమంగా తరలకుండా అడ్డుకట్ట వేయటంలో బాగంగా విలేఖ రులు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యంను పట్టుకుని పోలీసులకు అప్పగించటంపై పలువురు హర్షం వ్య క్తం చేస్తున్నారు. ఇతర జిల్లా లకు చెందిన కొందరు ఇక్కడి కొం త మంది ధళారులు ముఠాగా ఏర్పడి నిరుపేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని వారి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అటు పట్టణం ఇటు గ్రామాల్లో అక్కడక్కడ స్టాక్‌పాయింట్‌ల లో నిల్వ చేసుకుంటూ రాత్రికి రాత్రి పిడిఎస్ బియ్యంను తరలిస్తూ కర్ణాటక రాష్ట్రంలో అధిక ధరకు బ్లాక్‌మార్కెట్లో విక్రయిస్తూ రూ.లక్షలు ఘడిస్తున్నా రు. ఇటీవల కాలంలో జిల్లా విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు జిల్లాలో ని పలుచోట్ల దాడులు చేపడుతూ అక్రమంగా తరులుతున్న పిడిఎస్ బియ్యంను పట్టుకుంటున్న సంఘటనలే ఇందుకు నిదర్శనం.

అక్రమంగా తరులుతున్న పిడిఎస్ బియ్యంను స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల (స్వ) అనంతపురం, మహిళా సాధికారత విభాగం వారి చే గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం ఉప ప్రధానచార్యులు శశాంక మౌలి, విభాగం సమన్వయ కర్త డాక్ట్ ఎం.ఎన్.బృంద ఆధ్వర్యంలో జరిగింది. తొలిపలుకులు వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. దినపత్రికల్లో రా యబడిన ముఖ్యమైన క్యాన్సర్ విశేషాలను ప్రతి ఒక్కరూ చదవాలని తెలి పారు. సమన్వయ కర్త న్నిటి రోజు అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని నేటి యువత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఉద్దేశ్యంతో అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు.

ముఖ్య అతిథిగా డా.శిల్ప చౌ ్రి పిసిఓడి ఎలా ఎందుకు వస్తుంది, నష్టాలు, నివారణ చర్యలు, మార్మోన్ల అసమతూ ల్యత మారుతున్న జీవనశైలి కారణంగా వస్తుందని తెలిపారు. గౌరవ అతిథి డాక్టర్ మానసారెడ్డి గర్భాశయ క్యాన్సర్ లక్షణాలు, కారణాలు, ప్రమాణాలు, చికిత్స గురించి వివరించారు. వెళ్లి కాని అమ్మాయిలకు 9:15 సంవత్సరాలు, హెచ్‌పివి వ్యాక్సిన్ వేసుకోవాలని, రెండు డోసులతో ఆరు నెలల తర్వాత 15: 60 సంవత్సరం ఏళ్లలోపు మహిళలకు మరియొక డోసు వేయాలని, 35 సంవత్సరాలపై మహిళలకు పిఎపి స్మీర్ టెస్ట్ చేయిం చుకోవాలని తెలిపారు. ప్రస్తుతం అనంతపురం జిల్లాలో ఇండియన్ వ్యాక్సిన్ సెర్వావాక్ లభ్య మవు తున్నాదని ప్రజలు విరివిగా ఉపయోగిం చుకోవాలని వివరించారు. పిసిఓడి వలన రక్తస్రావం, పొత్తి కడుపునొప్పి, వాపు కలుగుతాయి. ప్రతి పదిమంది లో ఒకరికి పిసిఓడి, 6 లక్షల మందిలో 25 శాతం కేసులు మనదేశంలో ఉ న్నాయి. వీటిపై ప్రతి మొక్క విద్యార్థిని, మహిళ అవగాహన కలిగియుండాల ని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థినులు అరుణశ్రీ, జయలక్ష్మి, పల్లవి, వనజ, శ్రీదేవి, మంజుల, లక్ష్మి, విజయలక్ష్మి, శైలజా, సవేరా ఆసుపత్రి అసిస్టెంట్ మేనేజర్ అక్రమ్ హరీఫ్, మహిళా శక్తి టీం లీడర్లు అమృత, గంగోత్రి, దీపిక, అంజలి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటకు ఈ-క్రాఫ్ బుకింగ్ ఈకేవైసీ తప్పనిసరి

- రామరాజుపల్లి ఆర్బీకేను తనిఖీ చేసిన ఏడిఏ వెంకటరాముడు

పామిడి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

2023 ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటకు రైతులందరూ ఈ-క్రాఫ్ బుకింగ్ చేయించుకుని తమ వేలి ముద్రల ద్వార ఈకేవైసీపీ తప్పనిసరిగా చేయించుకోవాలని గుత్తి ఏడిఏ వెంకటరాముడు పేర్కొన్నారు. మండల పరిధిలోని రామరాజుపల్లి రైతు భరోసా కేంద్రాన్ని గురు వారం మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధరతో కలిసి తనిఖీ చేసిన గుత్తి ఏడిఏ వెంకటరాముడు ఉద్యోగుల విధులకు సంబం ధించిన రిజిష్టర్‌ను పరిశీలిస్తూ రైతులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఆర్బీకే పరిదిలో ఈకేవైసీ పురోగతిపై సిబ్బంది ఉషాను అడిగి తెలుసుకుంటూ 84 శాతం ఉండగా మిగిలిన 16 శాతం ఎక్కడని ప్రశ్నించారు. ఈకేవైసీ చేయుచుకోకుండా ఉన్న టువంటి 195 మంది రైతులతో త్వరగా ఈకేవైసీ చేయించాలని, ఇదేక్ర మంలో ఈకేవైసీలో తక్కువ పురోగతి ఉన్నటుంటి అనుంపల్లి, ఖాధర్‌పేట ఆర్బీకేల సిబ్బంది అర్చనను అడగటంతో ఇప్పటికే 80 శాతం పూర్తి అయ్యిం దని మిగిలిన 20 శాతం (177 మంది రైతులు) వెంటనే చేయించాలని ఆదేశించారు. మండల వ్యాప్తింగా ఆర్బీకేల సిబ ్బంది రైతులతో ఈకేవైసీ పూ ర్తి చేయించాలని తెలియజ స్తూ మండల వ్యవసాయ కార్యా లయం గోడైన్ నందు పంట సం జీవని పరికరాలను పరిశీలిం చారు. డిడిఏ శివప్రసాద్, మం డల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, ఏఈఓ శ్రీనివాసరావు, ఎంపిఈఓ రామాంజనేయులు, బిసిఏ ఆధినారాయణ, విహెచ్ఏ చిరం జీవి, సర్పంచు ముత్యాలురెడ్డి, రైతులు, వాలంటరీలు తదితరులు పాల్గొనా ్నరు.

ఈకేవైసీ పురోగతిపై ఆర్బీకే సిబ్బందిని ప్రశ్నిస్తున్న ఏడిఏ వెంకటరాముడు

డ్రిప్ వైర్ల దొంగల అరెస్ట్

నార్పల రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని క్రాసింగ్‌లో బుక్కరాయసముద్రం మండలం, చెన్నంపల్లి గ్రామానికి చెందిన బయన్న, నార్పలకు చెం దిన నాగరాజు అనే ఇద్దరు దొంగలను గురువారం అరెస్ట్ చేసి నట్లు ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి 97 కట్టల డ్రిప్ వైర్లతో పాటు ఒక మో టర్ బైకును రికవరీ చేసి నేరా ని ఉపయోగించిన ఆటోను సీజ్ చేయడం జరిగిందన్నారు. రికవరీ సొమ్ము మొ త్తం 1.90 లక్షల రూపాయలు వుంటుందని ఎస్ఐ తెలిపారు. నేరానికి పాల్ప డిన ఇద్దరు ముద్దాయిలను రిమాండ్‌కు తరలించారు. మండలంలోని రైతులకు చెందిన డ్రిప్ వైర్లు, కేబుల్ వైర్లు, మోటర్లను దొంగలిస్తే వారిపై కఠిన చ ర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార ్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

దొంగలను అరెస్ట్ చేసిన ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి

టోఫెల్ ద్వారా గుర్తింపు అభినందనీయం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో బడుగు బలహీన ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు టోఫెల్ ద్వారా ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినం దనలు తెలియజేస్తున్నట్లు ప్రభు త్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డికి తెలియజేశారు. అలా గే 2003లో డిఎస్సీ ఉపాధ్యాయులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ వర్తింప చేయా ల్సిందిగా కోరారు. దసరా కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యో గులకు ఒక డిఏ ప్రకటించాలని కోరారు. ఇప్పటికే పిఆర్‌సి కమిటీని వేసినందుకు అభినం దనలు తెలుపుతూ ఫిట్‌మెంట్ కూడా తగు రీతిలో పెంచవలసిందిగా కోరు తున్నామని, గత జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు బకాయిలు చెల్లించాలనికోరారు.

సజ్జల రామకృష్ణరెడ్డినఅ భినందిస్తున్న దృశ్యం

శ్రీ చైతన్య విద్యా సంస్థలో స్మార్ట్ లివింగ్

- ప్రోగ్రామ్‌లో భాగంగా బి హెల్తీ బి హ్యాపీ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని స్థానిక ఆదిమూర్తి నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల 9వ బ్రాంచిలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా బి హెల్తీ బిహాపీ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ పాఠశాలల అధినేత ఎజిఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి మనం తినే సమతుల ఆహారం ఎంతో ఉపయోగ పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జయంత్ సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ జయంత్ ఎండిఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చాకో లెట్స్ పిస్తాలు బార్డర్లు లాంటి జంక్‌ఫుడ్స్‌కు అలవాటుపడి తమ ఆరోగ్యానికి పాడు చేసుకుంటున్నారు. ఇలాంటివి తీసు కోవడం వల్ల దంత సమస్యలు వస్తాయని తెలియజేశారు. కాబట్టి వాటి స్థానంలో సమతుల ఆహారం ఫ్రూప్ ్స ఆకుకూరలు లాంటివి తీసుకోవాలి అని సూచించారు. మనం ప్రతిరోజు ఉదయం రాత్రి రెండు సార్లు బ్రష్ వేసి పళ్లు శుభ్రపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంతి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ తిరుమలేసు, అడహాక్ డీన్ గంగాధర్ ప్రైమరీ ఇన్‌చార్జ్ చంద్రకళ, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ బత్తులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బి హెల్తీ బిహాపీ ప్రోగ్రాంను నిర్వహిస్తున్న దృశ్యం

ఆలమూరు గ్రామ సచివాలయంను తనిఖీ చేసిన అధికారులు

అనంతపురం రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఆలమూరు గ్రామంలోని సచివాలయంను మండల ప్రత్యేక అధికారి మల్లికా ర్జున,ఎంపిడిఓ పుల్లయ్యలు గురువారం తనిఖీ చేసి సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు.సచివాల యానికి సమయానికి వచ్చి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందరికి అంద జేయలని సచివా

04ATP12_04ATP12.qxd 12-10-2023 PM 11:01 Page 1

సజ్జల నోరు అదుపులో పెట్టుకో..

- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిపై సజ్జల చేసిన అనుచిత వ్యాఖ్యలపై మండి పడ్డ జిఎం శేఖర్

పెనుకొండ, అక్టోబర్ 12 ప్రభాతవార్త

సజ్జల నోరు అదుపులో పెట్టుకో ఇష్టారాజ్యంగా మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామంటూ శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ మండి పడ్డా రు. వైఎస్ఆర్‌సిపి సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై గురువారం జిఎం శేఖర్ పత్రికా ప్రకటన ద్వారా ఖండించారు. రాష్ట్ర బాధ్యతలు చేపట్టిన పురం దేశ్వరి రాష్ట్ర ప్రభుత్వం అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తోందన్నారు. ప్రభు త్వం చేస్తున్న మో సాలను ఎత్తి చూపుతూ ఉద్యమాలు, పోరాటాలు చేస్తుం టే అవినీతి అక్రమాలు వెలుగు చూస్తాయని సకల శాఖ మంత్రి అవా కులు చవాకులు మాట్లాడించడం శోచనీయమన్నారు. పురందేశ్వరి అడిగిన వాటికి సరైన సమాధానం చెప్పండి అని నిలదీశారు. కేంద్ర ప్రభు త్వం పంచాయి తీలకు ఇచ్చిన నిధులను మీరు సద్వినియోగం చేసి పంచా యితీ వ్యవస్థను నిర్వీర్యం చేయడం వాస్తవం కాదా అని అడిగారు. ప్రజలకు నాణ్య మైన ఇసుక ఉచితంగా ఇవ్వడం లేదు. ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన ఇసుక మాఫియా గా ఏర్పడి కోట్లు దండుకుంటున్న మాట నిజం కాదా అన్నారు. అధికారం లోకి వస్తే దశల వారీగా సంపూర్ణ మద్య నిషేదం చేస్తామని రూ.10, రూ. 15 తయారయ్యే మద్యాన్ని రూ.150, రూ.200లకు అమ్మి ప్రజల సొమ్ము దోచుకుంటున్నది నిజం కాదా అని ధ్వజమెత్తారు. దగ్గుపాటి పురందేశ్వరి ఒక షాపుకు వెళ్లి ఆరాతీయగా లక్ష రూపాయలు వ్యాపారం జరిగితే 700 రూపా యలు బిల్లు ఇచ్చారు. మిగిలిన నగదు ఎక్కడికి పోతుంది అని అడిగితే సమాధానం లేని పరిస్థితి ఉందని ఆయన వివరించారు. పేదవారు రోజుకు తాగు డుకు రూ.200 వెచ్చిస్తే నెలకు రూ.6వే లు, ఏడాదికి రూ.72 వేలు అవుతుందన్నారు. మీరిచ్చే అమ్మఒడి రూ.15వేలు జగనన్న ఆసరా రూ.18,600, జగనన్న విద్య దీవెన రూ.15 000 ఇవన్నీ కలిపితే 48,600 మాత్రమే, మ ధ్యం ద్వారా ప్రజల రక్తం పిండి వసూలు చేస్తు న్నారని ఆరోపించారు. గత ప్రభు త్వ హయాంలో 16వేల కోట్ల మద్యం ఆదాయం ఉంటే సంపూర్ణ మద్ద నిషేదం పేరుతో అధికారంలోకి వచ్చిన మీ లెక్కలు 32వేల కోట్ల ఆదాయం చూపుతున్నారని నాలుగేళ్లలో దాదాపు లక్షల కోట్లు మద్యం ద్వారా వచ్చిన ఆదాయం పక్కదారి పట్టిన సంగతి గురించి అడిగితే ఎదురు దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. తప్పు చేయకపోతే ఆ శాఖ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర నిధులు దారి మళ్లింపుపై ప్రశ్నిస్తే కేసులు, అసందర్భ ప్రేలాప నలు చేస్తూ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తోంది మీరు కాదా..? అన్నారు. ఇంకొక్క సారి ఇలాగండి పిచ్చి పిచ్చి ప్రేలాపనలు వాడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటు ందని ఆయన హెచ్చరించారు.

బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

జగన్ అక్రమాలను ప్రశ్నించినందుకే చంద్రబాబు అరెస్టు

- ఇంటింటికీ కరపత్రాల పంపిణీలో బికె.పార్థసారథి

రొద్దం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశ పూర్వకంగానే చంద్రబాబునాయుడుని అరెస్టు చేయి ంచారని మండల పరిధిలోని తాడంగిపల్లి, మోపర్లపల్లి గ్రామాల్లో గురు వార ం బాబుతోనే నేను కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి కరపత్రాల ను పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి తెలియ జేస్తూ.. దేశం గర్వించ దగ్గ నేత చంద్రబాబునాయుడని అలాంటి వ్యక్తిని ఈ రోజున ఉద్దేశ పూర్వకంగా జైల్లో పెట్టారని, చంద్రబాబు నాయుడు అరెస్టుకు ఎలాం టి కారణాలు, అవినీతి లేదని లక్ష కోట్లఅవినీతితో ఆనాడే ఉమ్మడి రాష్ట్రాన్ని దోచేసి 16 నెలలు జైల్లో ఉన్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన అరాచక విధానాలను అవినీతి బురదలో నిండా మునిగిన జగన్ ఆ బురదను అందరికీ అంటించేందుకు పన్నిన పన్నాగమే ఈ స్కిల్ డెవలప్‌మెంట్ కేసు అని ఎ ద్దేవా చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ చంద్రబాబును అరెస్టు చేసి జైల్లో పెట్టడం జగన్ నియంతృత్వ పోకడలకు నిదర్శనమన్నారు. ప్రజల మధ్యన ఉండి ప్రజా సమస్య ల గురించి మాట్లాడే చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టును జీర్ణించుకోలేక వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యేలు సాను భూతి తెలియజేస్తున్నారన్నా రు. అరెస్టును జీర్ణించుకోలేక జగన్‌ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నా రు. 45 ఏళ్ల రాజకీయ చరి త్రలో ఎలాంటి మచ్చలేని నా యకుడుగా చంద్రబాబు నా యుడు ఎదిగాడన్నారు. ఈ అరె స్టుతో టీడీపీకి మరింత ఓటు శాతం పెరిగిందని, ఎన్ని కష్టా లు ఎదురైనా మడమ తిప్పేది లేదని ప్రజల భవిష్య త్తులో వైసీపీనే గంగలో కలిపేందుకు సన్నద్ధం అయ్యారనాన్రు. ఈ కార్యక్ర మంలో పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజక వర్గ కమిటీల అధ్యక్షులు చిన్నప్పయ్య, సర్పంచులు మంజు, నాగరాజు, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఈసి హరీష్, పుల్లప్పచౌదరి, ఆయా గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

జగనన్న గృహాలు..పేదల నిలయాలు..ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

జగనన్న కాలనీల్లో సంబరంగా గృహ ప్రవేశాలు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 2,298 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసిన వాటిని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేతులమీదుగా ఇళ్లలను ప్రారంబించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కల సాకారం చేశారని ఎమ్మెల్యే జొన్న లగడ్డ పద్మావతి పేర్కొన్నారు.గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకంలో భాగంగా లేఔట్ 5 లోపూర్తి చేసుకున్న ఇళ్లను ప్రారంబించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు ప్రతి పేదింటి అక్కచెల్లెమ్మల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సాకారం చేశారన్నారు.పేదలందరికి ఇళ్లు పథకం కింద 30.75 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీచేసి దేశంలోనే రికార్డు సృష్టించా రన్నారు.ఇళ్ల నిర్మాణాలు చేయడంలో ఎంతో మంది పేదలు లబ్ది పొంది వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యోమంత్రి వైఎస్ జగన్మో హన్‌రె డ్డిదే అన్నారు.జగనన్న కు రుణపడి ఉంటామని మహిళలు ప్రత్యేక ధన్యవా దములు తెలి పారు.ఈ కార్యాక్ర మంలో వారి తోపాటు చెన్నంపల్లి రాజశే ఖర్‌రె డ్డి, ఎంపీపీ సునీత, జడ్పి టీసీ నీలం భాస్కర్, సర్ప ంచు పార్వతి, ఎంపిడిఓ తేజోత్స్న, తహశీల్దార్, రమా దేవి,హౌసింగ్ డిఇ శ్రీమన్నా రాయణ,ఎఇ రాజశేఖ ర్‌రెడ్డి, ఎంపిటీసీ కాలవ వెంకటలక్ష్మి, మనేరి కొండ మ్మ, ముత్యాలు శీనా, పూలనారాయణస్వామి,కాలవ నారాయణ స్వామి, చాపల రమణ, ఉపసర్పంచు వరలక్ష్మి, మండల కన్వీనర్ నరేష్, గాంధీనగర్ ప్రసాద్, పూలరంగా, తోపాటు వివిద శాఖ అధికారులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

జగనన్న గృహాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి

కృష్ణా జలాల పున:సమీక్ష రాయలసీమకు వెన్నుపోటే

- రైతులు, ప్రజలందరూ వ్యతిరేకించాలి - సంతకాల ఉద్యమంలోఅభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నేతలు

జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

సంతకాల సేకరణలో ఉద్యమ నాయకులు

అనంతపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

కృష్ణా జలాల పున:సమీక్ష వల్ల తీవ్ర కరువు ప్రాంతమైన రాయ లసీమకు వెన్నుపోటు పొడినట్లేనని, తాగునీటికి కూడా ఎప్ప టికీ తీరని అవస్థలు పడే పరి స్థితి నెలకొంటుందని అభివృద్ధి వికేంద్రీ కరణ సాధన సమితి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రాయల సీమ రైతాంగం కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించా లని, ఈ నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం కోర్టులో కేసు వేసి, కృష్ణా జలాల పున: సమీక్షను ఆపేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరా రు. కృష్ణాజలాల పూర్ణ సమీక్షను వ్యతిరేకిస్తూ అభివృద్ధి వికేంద్రీ కరణ సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం అనంతపురంలోని మున్సిపల్ కార్పోరేషన్ ముందు సంతకాల ఉద్యమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కద లిక ఎడిటర్ ఇమామ్ సంతకం చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రాయ లసీమ కరువు ప్రాంతాన్ని కాపాడుకోవడానికి సాగు తాగునీటి కోసం నిరంతరం ఉద్యమిస్తూనే ఉండా లన్నారు. వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రాయ లసీమ సాగునీటికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తర్వాత పరిస్థితుల్లో సాగునీరు తాగునీటికి ప్రాధాన్యత లేకుండా పోయిం దన్నారు. పెండింగ్ ప్రాజె క్టులకు తగినన్ని నిధులు కేటాయించి సాగునీటిని అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంద న్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అభివృద్ధి కేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షులు కెవి.రమణ మాట్లాడుతూ..కేంద్ర, ప్రభుత్వం నిర్ణయం వల్ల రాయలసీమ పూర్తిస్థాయిలో ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ఏపికి కేటాయించిన 512 టీఎంసీలకు అదనంగా కరువు సీమకు మరో 150 టీఎంసీలు హక్కుగా పొందాల్సిన అవసరం ఉందని ఇందు కోసం రాయల సీమ వాసులందరూ ఉద్య మిద్దామని ఆయన పిలుపునిచ్చారు. అలాగే సిద్దేశ్వరం అలుగు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం కోర్టులో కేసు వేయడంతోపాటు ఆ నిర్ణయాన్ని ఉపసం హరించుకునేలా ప్రజా ప్రతినిధుల ద్వారా ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. సమితి ఉపా ధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, ఆకు తోటపల్లి నారాయ ణరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత చర్య వల్ల రాయలసీమ ప్రాంతంతోపాటు ప్రధానంగా అనంతపురం జిల్లా రైతాంగం వివరంగా నష్టపోతారని అన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎమ్మెల్యే భరత్‌రెడ్డి ఆకస్మిక భేటీ

- రిజిస్ట్రేషన్ సమయంలో బ్రోకర్లు కనిపించకూడదని అధికారులకు తాఖీదు

బళ్లారి, అక్టోబర్12, ప్రభాతవార్త ; బళ్లారి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి ఆకస్మిక భేటీ చేశారు. ఆస్తిపాస్తులకు సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యకలాపాలకు వచ్చి వెళ్లే జనం సందడి అధిక మవుతుండడంతో కార్యాలయంలో రద్దీ విపరీతంగా ఉండడంతో సార్వ జని కులు ఇబ్బందికి గురవుతుండడాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే భరత్‌రెడ్డి బుధవా రంనాడు కార్యాలయాన్ని సందర్శించి పరిశీలన జరిపారు. తమ డాక్యుమె ంట్లతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలను కలిసి సమా చారం సేకరించారు. ఈ సందర్భంలో సార్వజనికులు కొందరు బ్రోకర్ల బెడద కారణ ంగా తాము ఇబ్బందికి గురవుతున్నది ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డికి తెలపగా, సబ్ రిజిస్ట్రార్‌లను పిలిచిన ఎమ్మెల్యే కార్యాలయంలో కానీ, కార్యాలయం ఆవరణలో గానీ బ్రోకర్‌లు, మధ్యవర్తులు ఎవరూ కనిపించకూడదని వారితో ఎటువంటి కార్యకలాపాలు చేసుకోకూడదని, ఒక వేళ అలా చేస్తే తాను ఊరు కునేదిలేదని అధికారుల్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. బ్రోకర్‌లు, మధ్య వర్తులతో ఎటువంటి లావాదేవీలు జరపకూడదని తెలిపిన ఎమ్మెల్యే సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో యేళ్ల తరబడి జరుగుతున్న అక్రమాలకు, అవ్యవహారా నికి స్వస్తి చెప్ప కపోతే తా ను కార్యాలయం ముందు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయిస్తానని చెప్పారు. అన్ని డాక్యు మె ంట్లు సక్రమంగా ఉన్నా సబ్ రిజిస్ట్రార్ కా ర్యాలయంలో డబ్బు అడుగు తుండడం తనదృష్టికి వచ్చిం దని, అం దుకే కార్యాలయా న్ని భేటీ చేసి అధికారులకు గట్టి గా సూచించినట్లు తనను కలిసిన మీడియా ప్రతి నిధులకు ఎమ్మెల్యే వివరించారు.

బళ్లారి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎమ్మెల్యే భరత్‌రెడ్డి ఆకస్మిక భేటీ సందర్భంలో పరిశీలన జరుపుతున్నప్పటి దృశ్యం

ఆరోగ్య సురక్ష క్యాంప్‌లను ప్రజలు సద్వానియోగం చేసుకోవాలి

- కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్యే మాలగుండ్ల

ఆరోగ్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఆరోగ్య సురక్ష కరపత్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే,కలెక్టర్

గోరంట్ల,అక్టోబర్ 12,ప్రభాతవార్త: మండల పరిధిలోని బుదిలి గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమాకి పాఠశాలలో నిర్వహిస్తెన్న జగన న్న ఆరోగ్య సురక్ష క్యాంపును గురువారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బా బు, పెను గోండ శాసన సభ్యులు మాలగుండ్ల శంకర్ నారాయణ, ఎమ్మె ల్సీ మంగమ్మ ఉమ్మడి జిల్లాల జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతో కలసి పరిశీలిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎంతోప్రతి ష్టాత్మ కంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మం గురించి ప్రజలకు చెప్పడం కోరకే ఈ రోజు ఇక్కడకి రావడం జరిగిందని ప్రజలు సంపాదించిన సంపదలో ఎక్కువ శాతం విద్యా,వైద్యం కోసం ఖర్చు పెడతారని అందులో కూడా చాలా శాతం మంది ప్రజలు సంపాదించిన సంపదలో ఇంటి ఖర్చులు తగ్గించు కోనైనా సరే ప్రైవేట్ పాఠశాలలు,ప్రైవేట్ అసుపత్రుల వద్దకు వెళ్లు జీవితా లను మెరుగుపరుచుకుంటామనే ఆశతో వెళ్లుంటారని ఇటువంటి సమస్య లను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నాణ్యతతో కూడిన విద్యను, వైద్య మును ప్రజల వద్దకు తీసుకోని వచ్చే గొప్ప ఆలోచన చేసిందని అందులో భాగంగానే బహుశా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సు రక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు.

ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఏడు రకా ల పరీక్షలు చేసి బీపి, సుగర్,దీర్ఘకా లికమైన రోగాలు వచ్చే సూచలను ఏమై నా ఉన్నాయా అని తెలుసుకోని అదే గ్రామంలో 15 రోజుల తర్వాత జగన్‌న్న ఆరోగ్య సురక్ష క్యాంప్ ఏర్పాటు చేసి ఈ గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సబస్యలు ఉన్నాయి అనే దాని మిదా ప్రొఫైల్ ఐడి తయా రు చేసుకోని సంబంధిత వారికి మందులు అందించడమే కాకుండా క్యాంప్‌ల వద్ద నివారించలేని రోగాలు ఏమైనా ఉంటే ఆరోగ్యశ్రీ సేవల ద్వారా అసుపత్రిలకు రెఫర్ చేయడం జరు గుతుందన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్లను పరిశీలించారు.అందుతున్న వైద్య సేవల గురించి ప్రజలను ఆరా తీశారు. డాక్టర్ సాయి సుప్రజ,డాక్టర్ విజయ భారతి,డాక్టర్ సుధేష్ణ ెండ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులతో మాట్లాడి శిబిరా నికి ఎక్కువుగా ఎలాంటి రోగులు వస్తున్నారారని ఆరా తీశారు.ఈ కార్యక్ర మంలో మండల స్పేషల్ ఆఫిషర్ విజయ్‌కుమార్, జిల్లా వైద్య శాఖ అధికారి కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రె డ్డి,ఎంపిపి ప్రమీలా మూర్తి,వైస్ ఎంపిపి నాగభూషన్‌రెడ్డి సర్పంచ్ అంజనేయులు,జిల్లా జడ్పి కో అప్షన్ డాక్టర్ భాషా,వైద్య సిబ్బంది, అధికా రులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సజ్జలదిన్నె లేఅవుట్‌లో సామూహిక గృహప్రవేశాలు

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని సజ్జలదిన్నె గ్రామం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌లో గురువారం సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార య్రక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, అనంతపురం ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా లేఅవుట్‌లో పేదల కోసం నిర్మించిన నూతన గృహాలను ప్రారం భించారు. అనంతరం ఎంపి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపే దలకు సొంతింటి కల సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల్లో భాగంగా ఇళ్లు మంజూరు చేయడం జరుగుతో ందన్నారు. ఇందులో భాగంగా లేఅవుట్లలో నిర్మించిన గృహాలను ప్రారం భించడం జరిగింద న్నారు. అనంతరం లబ్దిదారు లకు ఇంటి పట్టాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతి నిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్, తదితరులు

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార య్రక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును గురువారం ఎమ్మెల్యే ప్రారంభించి క్యాంపుకు వచ్చిన ప్రజలతో మాట్లాడారు. వారికి వైద్య పరీక్షల రిపోర్టులను ఎమ్మెల్యే అందచేశారు. అదేవిధంగా అంగన్‌వాడికార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు.

అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికి ఉచిత వైద్య పరీక్షలు, సీనియర్ వైద్యల నుండి ఉచిత సంప్రదింపులు, ఉచిత మందుల పంపిణీ చేపట్టి వంద శాతం నాణ్యమైన ఆరో గ్య సంరక్షణ అందిం చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత ్వం జగనన్న ఆరోగ్య సురక్ష కా ర్యక్రమం ముఖ్య ఉద్దేశ్య మన్నారు. జగనన ్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టాళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

9 గంటల కరెంటును రైతులకు అందించాలి

- విద్యుత్ కోతలతో ఎండిన పంటలను పరిశీలించిన మాజీ మంత్రి పరిటాల సునీత

కనగానపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని నరసంపల్లి, సోమరవాండ్లపల్లి గుడివాండ్లపల్లి గ్రామాల్లో విద్యుత్ కోతలతో ఎండిపోయిన వేరుశనగ, టమాట తదితర పంటలను మాజీ మంత్రి పరిటాల సునీత పరిశీలించారు. విద్యుత్ సమ స్యలపై పొలాల వద్ద ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. 9 గంటల బదులు ఈ మధ్య కాలంలో నాలు గు గంటలు ఐదు గంటలు విద్యుత్ సరఫరాచేయడంతో ఎక్కువ పంటలు పెట్టుకున్న రైతులు విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోయి రైతులు పంటల సాగుకు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సమస్యలు తార్చాలని అన్నారు. రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందించి ఆదుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కనగానపల్లి, రామగిరి, టిడిపి మండల కన్వీనర్లు, యాతం పోతులయ్య, సుధాకర్, టిడిపి నాయకులు నెట్టెం, వెం కటేష్, నర్సంపల్లి ఆది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎండిపోతున్న పంటను పరిశీలిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

మండలాన్ని సందర్శించిన ఎంపి తలారి రంగయ్య

యాడికి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలంలో గురువారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య పర్యటించి జగనన్న ఆరోగ్య సురక్ష కార య్రక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యాడికి మండల ఎంపిపి బొంబాయి ఉమాదేవి, కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, సర్పంచు అనురాధ, ఉపసర్పంచు కాసా చంద్ర మోహన్, తదితరులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా మహోన్నత ఆశయంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణ గురించి, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంత మేలు జరుగుతోందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక సమస్యల గురించి ఆరా తీశారు. గతంలో ఇలా సమస్యలు తెలుసుకుని యాడికి, రాయలచెరువు హిందూ స్మశానవాటికలకు లక్షలు వెచ్చించి వాటిని అభివృద్ధి చేసిన విషయం పాఠకులకు విదితమే.

మండలాన్ని సందర్శించిన ఎంపి తలారి రంగయ్య

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి - జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సరస్వతి డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు డ్రైనేజి వ్యవస్థ, పర్యావరణం, పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అంతేకాకుండా పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని ఆయన విద్యార్థులకు తెలియచేశారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జె.సి